

కోహీర్ ఎంపీపీ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న విద్యుత్ వినియోగదారులు

గృహజ్యోతి కోసం పడిగాపులు

కోహీర్, జూలై 1: ప్రజాపాలన ఫలాలు అందడం లేదని పలు గ్రామాల ప్రజ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గృ హజ్యోతి పథకం అమలు కోసం కోహీర్ ఎంపీపీ కార్యాలయానికి విద్యుత్ వినియోగదారులు బారులు తీరారు. గృహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లు రావాల్సి ఉందని, అధికారుల నిర్ల క్ష్యంతో నెలనెలా బిల్లులు కట్టాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారని మండిపడ్డారు. కార్యాలయా నికి ఎన్నిసార్లు వచ్చినా తమకు కరెంటు బిల్లు మాత్రం జీరో రావడం లేదన్నారు. దరఖా స్తులిచ్చి ఆరు నెలలు గడిచినా కరెంటు బిల్లు మాత్రం చెల్లించక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎంపీవో రఘు ను వివరణ కోరగా ఆపరేటర్లందరూ ఇంటిం టా మిషన్ భగీరథ సర్వే నిర్వహిస్తున్నారని వారు రాగానే వాటిని పరిశీలిస్తామన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు కృషి



ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

రాయికోడ్, జూలై 1: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో ప్రజాప్రతినిధులు, అధికా రులు ప్రత్యేక కృషి చేశారని జడ్పీటీసీల ఫో రం అధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. సోమ వారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మా నించారు. సమావేశంలో ఎంపీపీ వైస్ చైర్మన్ మమత, ఎంపీపీ కోఆప్షన్ మెంబర్ ఆబేద్ అలీ, ఎంపీడీవో షరీఫ్, తహసీల్దార్ శ్రీనివా స్, అధికారులు అవినాశ్‌వర్మ, ముక్రీద్, హర్ష వర్ధన్‌రెడ్డి, రమేశ్, అంజలీదేవి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు నిరంజన్, శివకుమార్‌పాటిల్, కృష్ణ, వీణారాణి, సత్తెమ్మ, శంకరమ్మ, నవ నీత, విజయలక్ష్మి, పండరి ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, జూలై 1: గ్రామాల్లో నాటు తున్న మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ను ప్రతిఒక్కరూ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీ తాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారంలో నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. నేడు రాష్ట్ర ప్ర భుత్వం వన మహోత్సవంలో రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిం దని నాటిన మొక్కలను కాపాడి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహులు, ఎంపీడీవో శంకర్, ఎంపీవో సువర్ణ, ఏపీవో ప్రవీణ్, నాయకులు రవికుమార్, నర్సింహా రెడ్డి, రాంచంద్రారెడ్డి, శివశంకర్‌రావు, ఆశ య్య, వీరేందర్, శ్రీకాం త్, కిశోర్, సురేందర్ రెడ్డి, ఎల్చాలమధు, అజ్మత్‌అలీ, దూడిపోచ య్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనం చెల్లించాలి

సీడీపీవోకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కోహీర్, జూలై 1: అంగన్‌వాడీ టీచర్లకు మే నెలకు సంబంధించిన వేతనం ఇంత వరకు విడుదల చేయలేదని సీఐటీయూ జి ల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణ సమీపం లోని రంజోల్ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీవో సునీతాబాయికి వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీలు వేతనం అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంట నే మే నెల వేతనం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం నాయకులు షాహెదాబేగం, రాధ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీల బదిలీ

న్యాల్‌కల్, జూలై 1: మండల పరిధి లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠ శాలల్లో పని చేస్తు న్న 72 మంది ఎస్ జీటీ ఉపాధ్యాయులు బదిలీలు కాగా, 13 మంది రిలీవ్ అయ్యారని, ఒకరు బదిలీపై మండలానికి వచ్చారని ఎంఈవో మారుతీరాథోడ్ తెలిపారు. బదిలీ అయిన వారి స్థానంలో కొత్తగా వచ్చి రిపోర్టు చేసిన తర్వాతే బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయ నున్నట్లు పేర్కొన్నారు.

కంగ్టి సిద్ధేశ్వరాలయంలో జలాభిషేకం చేస్తున్న భక్తులు

వర్షం కోసం సిద్ధేశ్వరాలయంలో జలాభిషేకం

కంగ్టి, జూలై 1 : వర్షం కోసం కంగ్టి సిద్ధేశ్వ రాలయంలో భక్తులు సోమవారం జలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విఠలేశ్వర ఆలయం నుంచి మహిళలు 101 నిండు కలశాలతో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సిద్ధేశ్వరాల యంలో ఉన్న శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. జలాభిషేకం నిర్వహిస్తే సమృ ద్ధిగా వర్షాలు కురుస్తాయని భక్తుల నమ్మకం. భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దారం వెంకన్న పాల్గొన్నారు.

షరతులు లేని రైతుభరోసా కావాలి

అభిప్రాయాలు సేకరిస్తున్న అధికారులు

గుమ్మడిదల, జూలై 1: రైతు భరోసాను ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని రైతులు అభిప్రాయాలను అధికారులకు విన్న వించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద నిర్వహించిన ప్రత్యేక రైతు మహాజన సభను పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో రైతుల అభి ప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ, వోఎస్‌డీ శ్రీధర్, ఏఆర్ రామకృష్ణ, ఎంపీపీ సద్ది ప్ర వీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, రైతులు మద్దుల బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రైతుభరోసా ఇవ్వాలి

అందోల్, జూలై 1: అందోల్ సహకార సంఘం కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికసోని రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏడీ అరుణ, ఏవో విజయ రత్న, స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధి కారులు, రైతులు పాల్గొన్నారు.

రేపు బహిరంగ వేలంపాట

గుమ్మడిదల, జూలై 1 : మండల పరిధి లోని వీరన్నగూడెంలో ఉన్న బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో పార్కింగ్, ఒడి బియ్యం, అమ్మవారి చీరలు, స్వామివారి శేష వస్త్రా లకు ఈ నెల 3న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో శశిధర్‌గుప్తా ఒక ప్రకటనలో తెలి పారు. నిర్ణీత ధరావత్తు చెల్లించిన తర్వాతే వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అమ్మవారి చీరలు, స్వామివారి శేషవస్త్రాల వేలం పాటకు ధరావత్తు రూ.25 వేలు, అమ్మవారి ఒడిబియ్యం సేకరించేం దుకు రూ.10 వేలు, వాహనాల పార్కిం గ్‌కు రూ.50 వేలు ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

వీధి కుక్కలకు వ్యాక్సినేషన్

పటాన్‌చెరు, జూలై 1: మండల పరి ధిలో వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ వేస్తు న్నారు. ఈ నెల 28న ఇస్నాపూర్‌లో విశాల్ (6)ఆరేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి చంపేసిన ఘటనతో జిల్లా అధికారులు వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ ఇవ్వాలని ఆదేశాలి చ్చారు. దీంతో కుక్కల బెడద అధికంగా ఉన్న ఇస్నాపూర్, ముత్తంగి గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో పశు సంరక్షణ శాఖ సిబ్బంది వ్యాక్సినేషన్ వేస్తున్నారు. వీధి కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంచాయతీ అధికారులు పిలి పించారు. సోమవారం ఇస్నాపూర్‌లో 54, ముత్తంగిలో 48 కుక్కలను పట్టుకుని రెబిస్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు వేశారు.

విద్యార్థులకు చేయూత

జిన్నారం, జూలై 1: మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హెటిరో పరిశ్రమ చేయూతనిచ్చింది. పరి శ్రమ అందజేసిన బ్యాగ్స్, యూనిఫామ్స్‌ను సోమవారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ విద్యా ర్థులకు అందజేశారు. న్యూలాండ్ పరిశ్రమ పాఠశాలకు ప్రొజెక్టర్, స్క్రీన్ అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీపీ హెటిరో, న్యూలాండ్ పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ లావణ్యా నరేశ్, హెటిరో పరిశ్రమ ప్రతినిధి భాస్కర్, హెచ్‌ఎం మృదుల, నాయకులు నరేందర్, భాస్కర్, ప్రవీన్, వినోద్, విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిక్షనరీలు అందజేత

కోహీర్, జూలై 1 : మండలంలోని పీచె ర్యాగడి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులకు సోమవారం డిక్షనరీలను అందజేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు అంజయ్య సొంతంగా కొనుగోలు చేసిన డిక్షనరీలను అందించి సేవాతత్పరతను చాటుకున్నారు. మరో ఉపాధ్యాయుడు బండారి విద్యార్థుల కోసం కార్పెట్లను అందజేశారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం సురేశ్, లింగకన్, విజయ లక్ష్మి, గురులింగం, వలి, స్వాతి, పద్మయ్య, శరణప్ప పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

కంది, జూలై 1 : వర్షాలు కురుస్తున్నం దున గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటా లని ఎంపీవో మహేందర్‌రెడ్డి సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా సోమ వారం కంది మండలం మామిడిపల్లిలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ.. రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంర క్షించాలన్నారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి శ్రీధర్‌స్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

సైన్స్‌ల్యాబ్ పరికరాలను అందజేస్తున్న జడ్పీటీసీ లక్ష్మి

నారాయణఖేడ్, జూలై 1 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం జడ్పీ టీసీ లక్ష్మీరవీందర్ పలు అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సంజీవ్‌రావుపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.లక్ష నిధు లతో సైన్స్‌ల్యాబ్‌కు సంబం ధించిన పరికరాలను అందజే శారు. నారాయణఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైతం రూ.లక్ష నిధులతో సైన్స్ ల్యాబ్ పరికరాలతోపాటు స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.5లక్ష లతో అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అంతకుముందు సంజీవ్‌రావుపేట్ పాఠశాలలో జడ్పీటీసీ లక్ష్మీ బాయిరవీందర్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపా ధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్, నియోజకవర్గ కురుమ సంఘం బాధ్యుడు మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు సరికాదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్, జూలై 1: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తనకు చేసిన మేలును మరిచి విమర్శలు చేయడం సిగ్గుచే టని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమ వారం నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్, నాయకులు రవీందర్‌నాయక్, ముజామిల్, ఎంఏ.నజీబ్, పాశ్చెట్టి సంగప్ప, విఠల్, మల్ గొండ మాట్లాడారు. సదరు నాయకుడు బీఆ ర్ఎస్‌లో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి మండల స్థాయిలో కీలక పదవి కట్టబె ట్టారన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై విమ ర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. పట్ట ణంలో దర్గా స్థలం ఆక్రమణలను బట్టబ యలు చేస్తామన్నారు. అవినీతి ఆరోపణల విషయంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సహా తామూ ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నా మని తెలిపారు.

చేపల మృతికి కారణాలు చెప్పండి

హైదరాబాద్, జూలై 1(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు బిట్స్‌కాల్ చెరువులో కాలుష్యంతో టన్నుల కొద్దీ చేపలు చనిపోవడానికి కారణాలు చెప్పా లని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. చిట్కూరు చెరువులో కాలుష్యంతో చేపలు చనిపోతున్నాయని పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు పిల్‌గా తీసుకుని విచారిం చింది. సుమారు పది టన్నుల చేపలు మృతి చెందాయని, అలాగే గతంలో కూడా పలు మార్లు జరిగిందని కథనంలో ఉంది. దాదాపు కోటి రూపాయల వరకు నష్టం ఉంటుందని, వంద కుటుంబాలు జీవనభృతి దెబ్బతిందని కూడా ఆ కథనంలో వచ్చింది. ఈ పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్లతో కూడిన ధర్మా సనం సోమవారం విచారించింది. పూర్తి వివ రాలతో కౌంటర్ వేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి, సంగారెడ్డి కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్, జిల్లా మత్స్యశాఖాధికారి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శులను ఆదే శించింది. విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

వివాహిత అదృశ్యం

జిన్నారం, జూలై 1: మండల పరిధిలోని సోలక్‌పల్లిలో వివాహిత అదృశ్యమైంది. ఎస్సై విజయ్‌రావు తెలిపిన వివరాలు.. సోలక్‌పల్లికి చెందిన మంటి బాబు బొంతపల్లికి చెందిన మహేశ్వరిని ప్రేమించి ఐదు నెలల క్రితం పెండ్లి చేసుకున్నాడు. తర్వాత రెండు సార్లు మహేశ్వరి ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. భర్త, కుటుంబీకులు వెతికి ఇంటికి తీసుకొచ్చారు. జూన్ 23న ఎవరికీ చెప్పకుండా మళ్లీ వెళ్లిపోయిందని కుటుంబీ కులు బంధువులు, తెలిసిన వాళ్ల దగ్గర వెతి కినా ఆచూకీ లభించకపోవడంతో మహేశ్వరి భర్త మంటి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మొక్కలతోనే మానవ మనుగడ

ఆర్ఆర్‌నగర్‌కాలనీలో మొక్కలు నాటిన కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, జూలై 1 : మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని ఆర్ఆర్‌నగర్‌లో ఉన్న కమ్యూ నిటీ హాల్ పరిసరాల్లో కాలనీ అసోసియేషన్ సభ్యుల వినతిమేరకు కార్పొరేటర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేండ్లలో బీఆ ర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన హరితహారంతో రాష్ట్రంలో ఆడవుల శాతం పెరిగిందని చెప్పా రు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగ న్నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, రాజిరెడ్డి, తిరుమల్ గౌడ్, రమేశ్, వాసుదేశ్, సతీశ్, రాకేశ్ తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే



సంగారెడ్డి: డాక్టర్ కృష్ణమూర్తిని సన్మానిస్తున్న వట్‌పల్లి ప్రాథమిక పాఠశాల సిబ్బంది

సంగారెడ్డి, జూలై 1: నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యుడు డాక్టర్ కృష్ణమూర్తిని ఘనంగా సన్మానిం చారు. వట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమ వారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్కులు, స్టేషనరీ పంపిణీ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

బొల్లారం, జూలై 1 : బొల్లారం మున్సిపా లిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ 'డాక్టర్స్ డే' వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సిబ్బంది డాక్టర్ రాధి కను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

గుమ్మడిదల, జూలై 1: గుమ్మడిదలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు మధుకర్, విజేతలను వైద్యుల దినోత్సవం సందర్భంగా మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయకుమార్ సన్మానించారు. హెచ్ ఈవో శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిత

ఉపాధ్యాయురాలు పద్మకు వీడ్కోలు పలుకుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గుమ్మడిదల, జూలై 1 : విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలిని సన్మా నించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈవో జెమినికుమారి, ఏఎన్‌వో రాంబాబు, మాజీసర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, హెచ్‌ఎం సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

50 పడకల దవాఖాన నిర్మించాలి

కోహీర్, జూలై 1 : జహీరాబాద్ ప్రాంతం లోని కార్మికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని 50పడకల ఈఎస్ఐ దవాఖానను నిర్మించా లని మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా పరిశ్రమ ఆవర ణలో కార్మికులతో కలిసి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పలు పరిశ్రమల్లో మూడు వేల మందికి పైగా ఈఎ స్ఐ కార్డు కలిగిన కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు. సరైన వైద్య సేవలు అందడం లేద న్నారు. జహీరాబాద్‌లో 50పడకల ఈఎస్ఐ దవాఖాన నిర్మిస్తేనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. దవాఖాన మంజూరు చేసే వరకు ఆందోళన కోనసాగిస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ మహిపాల్, నరేశ్, సూరి, బాల్‌రాజ్, రాజు, మహేశ్ కార్మికులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కార్మికుడు మృతి

శ్రీకాంత్(ఫైల్)

హత్నూర, జూలై 1: రోడ్డు ప్రమా దంలో గాయపడిన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వడ్డెపల్లిలో సోమవారం జరిగింది. ఎస్సై సుభాశ్, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన లింగాపురం శ్రీకాంత్ (23) తుర్కలఖానాపూర్ శివారు లోని ఎన్‌సీఎల్ పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆదివారం విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్ట డంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో పస ల్‌వాది శివారులోని ఓ ప్రైవేటు దవాఖా నలో చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లేశం ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

క్వారీలు మూసేయాలి

జిన్నారం, జూలై 1: మాదారం గ్రామ పరిధిలో ఉన్న క్వారీలను మూసేయాలని, కొత్త వాటికి అధికారులు అనుమతులు ఇవ్వొద్దని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మా నించారు. సోమవారం పంచాయతీ కార్యా లయం వద్ద గ్రామస్తులు సమావేశమ య్యారు. ప్రస్తుతం మాదారం పంచాయతీ పరిధిలోని కంకర క్వారీల లీజు సమయం ముగిసినా నిబంధనలను పట్టించుకో కుండా క్వారీలో తవ్వకాలు కొనసాగుతు న్నాయన్నారు. మళ్లీ కొత్తగా వంద ఎక రాల్లో క్వారీ లీజ్‌కు దరఖాస్తు చేసుకోగా గ్రామస్తులు వ్యతిరేకించారు. ఈ విషయమై మంగళవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేసేందుకు గ్రామస్తులు తీర్మా నించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆంజ నేయులు, నాయకులు రాజుగౌడ్, బల్బీర్ సింగ్, భగవాన్‌సింగ్, గణేశ్, రామకృష్ణ, నర్సింగ్‌రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాలుష్య సమస్యపై మంత్రికి ఫిర్యాదు

జిన్నారం, జూలై 1 : మండల పరిధిలోని ఐదు గ్రామాల కాలుష్య సమస్యను పరిష్కరించాలని న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ మంత్రి దామోదర్ రాజన ర్సింహను కోరారు. ఖాజీపల్లి గ్రామ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రిని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఖాజీపల్లి, గడ్డపోతారం, కిష్టయ్యపల్లి, అల్లీనగర్, గండిగూడెం గ్రామా లలో కాలుష్య తీవ్రత రోజురోజుకూ పెరుగు తుండడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవు తున్నారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సయ్యద్ రయీస్, కుమార్‌యాదవ్, అరికల మహేశ్, హుస్సేన్, సురేశ్, నాగరాజు, ఆకుల కిరణ్, బాలు, వెంకట్, భరత్, ఆకుల నరేశ్, జితేందర్ పాల్గొన్నారు.

జిన్నారం, జూలై 1: మండల పరిధిలోని వావిలాల గ్రామ హైస్కూల్‌లో 1995-96 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు సోమవారం సమావేశమయ్యారు. కార్యక్ర మానికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యా యులు రామచంద్ర, సురేశ్, మీనా, శ్రీనివా స్‌ను ఆహ్వానించి ఘనంగా సన్మానించి జ్ఞాపి కలను అందజేశారు. పదో తరగతి పూర్తయిన 28 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో గత స్మృతులను నెమరు వేసుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామచంద్రాపురం, జూలై 1: బీహెచ్ఈ ఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ స మ్మేళనం ఏర్పాటు చేశారు. 40 ఏండ్ల తర్వాత నాటి ఉపాధ్యాయులతో కలుసు కున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపా ధ్యాయులనుసన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పూర్ణచందర్‌రావు, అంజం రాజు, జె.శ్రీనివాస్, సీహెచ్ రమేశ్, అశోక్ గౌడ్, సురేశ్ తదితరులు ఉన్నారు.

ఆత్మకమిటీ చైర్మన్‌గా ప్రభు ప్రమాణ స్వీకారం

ప్రభును సన్మానిస్తున్న టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

కొండాపూర్, జూలై 1 : సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్‌గా ప్రభు సోమవారం మండల పరిధిలోని మల్కాపూర్ శివారు లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి టీజీఐఐసీ కార్పొరే షన్ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ కమిటీ వ్యవసాయ శాఖకు అనుసంధానం కావ డంతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చైర్మన్‌తోపాటు 23 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్ర మంలో ఏడీఏ మనోహర, ఏవోలు ప్రతిభ, రవి, ఏఈవోలు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు జగదీశ్వర్, వెంకటేశంగౌడ్, నర్సింహులు, హన్మంత్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ